19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 24 ఏప్రిల్ 2025 | పేజీలు : 8

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 23 :** ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ మండలం అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు త్రాగునీరు,చలవ పందిర్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఖయ్యూం,సింగిల్ విండో చైర్మన్ రాజలింగం,మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, నాయకులు ముఖీద్,తిరుపతి గౌడ్,రత్నాకర్ రావు,రామన్న,గాజర్ల రవి,ఎడమల జీవన్ రెడ్డి, గంగారాం,భీమరాజం,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్రవాద ముఠాకు

## తగిన గుణపాఠం చెప్పాలి

- **◆మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**
- **◆పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్ర దాడిని ఖండించిన జీవన్ రెడ్డి**
- **◆ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతావం**
- **◆ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం రూ.1కోటి వరిహారం అందజేయాలి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని జైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం నాడు పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేశ, విదేశీ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దాడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఉగ్ర దాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.కాశ్మీర్లో విచాక్షణారహితం పర్యాటకులపై కాల్పులు జరిగి 28 మంది మృతికి కారణమైన పాకిస్తాన్ ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే దేశ, విదేశీ పర్యాటకులకు భద్రత కల్పించడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం

2లో

## నాణ్యమైన బోధనతో అద్భుతాలు సృష్టించవచ్చు

**◆అల్ఫోర్స్ అధినేత డా.వి. నరేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** విద్యార్థులకు అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని, నాణ్యమైన బోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని అందుకు నిదర్శనం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలే అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక పురాణిపేటలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర కృషితో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం మార్కులు మరియు జగిత్యాల జిల్లాలో అగ్రస్థానం సాధించడం చాలా చారిత్రాత్మక విజయం అని కొనియాడారు.ఈ ఫలితాలను సాధించడంలో అధ్యాపకుల కృషి ఎంతగానో చెప్పడంలో అతిశయోక్తి లేదని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులు రెండు సంవత్సరాలు పాటు వారు అందించిన సహకారం చాలా అమూల్యమైనదని మరియు అభినందనీయమని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను హఫ్సా హస్నాయన్ 468, సౌందర్యకారి లహరి 468, వి. అంజన 467, అనుగంటి నిషిత 467,ఎం.ప్రత్యూష 466, పి.నవ్య 466, బి.అనన్య రెడ్డి 466, జి.చరిత 466, చరణ్ 466 మార్కులు సాధించారని, మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో పల్లె భవజ్ఞ 493, ఎండి సంసియా 492,అర్షా తనీమ్ 491,మహీరా బాశ్రి 491, కే మౌనిక 490, అయేషా ఫిర్దోస్ 490 మార్కులు సాధించారని, మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో సోబియా తస్నీమ 436 మార్కులు, రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.ప్రసీద 994, వర్షిత్ 993, కృష్ణవేణి 992, ఫిర్దోస్ 992, ఏ నిషిత 991, పి.మైథిలి 991, ఎన్ శ్రీయుక్త 990 మార్కులు సాధించారని, రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో సలేహా తబస్సుమ్ 990 సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను అద్భుతంగా సాధించి జిల్లాకు వన్నె తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజల

## గుండె ధైర్యం గులాబీ జెండా

- **◆చరిత్రలోనే పెద్ద సభ.. రజతోత్సవ సభ..**
- **◆రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు**
- **◆బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **◆ఎల్కతుర్తిలో రజితోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన కేటీఆర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 23 :** తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని, ఎవరికి ఏ కష్టం వచ్చినా కెసిఆర్ వైపు, తెలంగాణ భవన్ వైపు చూస్తారని గులాబీ జెండా తోనే ప్రజలకు న్యాయం జరుగుతుం దని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధ వారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే మాజీ ముఖ్యమంత్రి, గులాబీ అధినేత కెసిఆర్ హాజరయ్యే టిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నిర్వహించే రజోత్సవ సభ ఆషామాషీ సభ కాదని, చరిత్రలోని అతిపెద్ద సభ అని అభివర్ణించారు. కెసిఆర్ ఎప్పుడు ఉద్యమ సందర్భం వచ్చిన వరంగల్ వైపు చూసేవారని, వరంగల్ నేతల విజ్ఞప్తి మేరకు ఇక్కడే సభ నిర్వహించడం అందరికీ

2లో

### ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి

## నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**చురకలు విలేఖరి,కరీంనగర్, ఏప్రిల్, 23 :** సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరు చేయూత నిందించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలో భగత్ నగర్ లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో పహల్గామ్ మృతులకు సంతాప సూచకంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికి చర్య అని మరియు అమాయ కులను బలి చేయడం దుశ్చర్య అని మరియు చాలా విచారకరమని చెప్పారు.అభివృద్ధి చెందుతున్నటువంటి భారతదేశంలో ఈ విధమైన సంఘటన లు అభివృద్ధికి ఆటంకంగా మారుతుం దని కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఇటువంటి చర్యలను తిప్పి కొట్టాలని మరియు సైనికులకు బాసట గా నిలిచి దేశ రక్షణకు అన్ని వేళలో సిద్ధంగా ఉండాలని చెప్పారు.భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు పురావృతం కాకుండా జాతీయస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి జాతీయ ఇంటెలిజెన్స్

2లో

## విద్యార్థినికి సన్మానం



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 23 :** సారంగాపూర్ గ్రామానికి చెందిన ఏలేటి మాధవి రాజేశ్వర్ రెడ్డిల కుమార్తె వైశ్రిత ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో సాధించగా బుధవారం ఆమెను మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా వల్లే జీవితం ఉన్నత స్థాయిలో ఉంటుందని ఇలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు తెలు రాజు నాయకులు గంగారెడ్డి, చుక్క అంజి, యశ్వంత్, ఏలేటి మల్లారెడ్డి, కుదుర్ల శ్రీధర్ తదితరులున్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 23 :** ధర్మపురి మండలంలోని రామయ్యపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు, బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేసిన నృత్యాలు చూపరులను అలరించాయి.తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పాఠశాల కరపత్రాలు ఆవిష్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి భీమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి చెందుతుందని, చదువుతో పాటు నైతిక విలువలతో కూడిన బోధన మన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభిస్తుందని, మన పాఠశాలలను అభివృద్ధి చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి భీమయ్య, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, సభ్యులు, ఉపాధ్యాయులు మసూద్ బెగ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద ముఠాకు తగిన గుణపాఠం చెప్పాలి

**మొదటి పేజీ తరువాయి...**వారికి భరోసా ఇవ్వాలన్నారు.పాకిస్తాన్ కేంద్రం గా ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ పర్యాటకులపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఉగ్ర మూరాను ఉపేక్షించ వద్దన్నారు. పర్యాటకులపై కాల్పులు జరిపి 28 మంది మృతికి కారణమైన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే సర్జికల్ స్ట్రైక్ చేపట్టి,మట్టుబెట్టా లన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ,భారతదేశ సార్వభౌమ త్వాన్ని, ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీయాలని, దేశంలో అల్లర్లు చెలరేగేందుకు కుట్ర చేస్తున్న పాకిస్తాన్కు తగిన గుణపాఠం చెప్పాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో స్వేచ్ఛాయుత జీవనం సాగించేందుకు, ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు, ఉగ్రవాద రహిత భారతదేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను ఆదుకునేందుకు ఒక్కొక్కరికి రూ.1కోటి పరిహారం అందజేయడంతోపాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, అండగా నిలువాలని జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

ఏజెన్సీ వారు మరిన్ని కఠినతరమైన చర్యలను రూపొందిం చాలని మరియు భారతదేశానికి రక్షణ కవచంగా అన్నివేళలో సేవలందించ్డానికి మేము సైతం అంటూ విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధుల కుటుంబాలకు కుటుంబాలకు మేము అండగా ఉంటామని తెలుపుతూ మృతులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఉద్దేశంతో కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా

**మొదటి పేజీ తరువాయి...**గర్వకారణమని అన్నారు. రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. 1200 ఎకరాల్లో సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని అలాగే మరో వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కరీంనగర్ హైదరాబాద్ వరంగల్ వైపు నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎవరికి ఇబ్బంది కలగని రీతిలో సభ వద్దకే వాహనాలు చేరుకుంటాయని తెలిపారు. సభకు వచ్చేవారం కిలోమీటర్ల కొద్ది నడవాల్సిన అవసరం లేదన్నారు. మండు వేసవి అయినందున 10 లక్షల వాటర్ బాటిల్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. 100 ప్రత్యేక వైద్య బృందాలు, 20 అంబులెన్సులు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ఉంటే సహాయం అందిస్తారని, విద్యుత్ సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున 2 జనరేటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ జరగకుండా, సభలో ఇలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా 2000 మంది వాలంటీలను నియమిస్తున్నామని తెలిపారు. 12796 గ్రామ పంచాయతీల నుండి, అలాగే అన్ని మునిసిపల్ డివిజన్లో నుండి చలో వరంగల్ అంటూ కార్యకర్తలు కదంతో కాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ ఇచ్చే సందేశం వినేందుకు ఉత్సాహంగా ప్రజలు ఉన్నారని, ఆయన ఇచ్చే సందేశాన్ని గ్రామ గ్రామానికి చేరవేయాలని అన్నారు. ఇది కాంగ్రెస్ వ్యతిరేక సభ కాదని, తమ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకుంటున్న వార్షికోత్సవమని, ఇది ఉత్కృష్ట సందర్భమని, అధికార యంత్రాంగం ఇప్పటివరకు సహకరించుకుంటూ వస్తుందని, ఇకముందు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట వంటి సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లను కట్టుకొని సభకు రావడం చూస్తుంటే.. ప్రజల్లో రైతాంగన్లో ఎలాంటి ఉత్సాహం ఉందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సభకు తరలి వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల ఉద్యమాన్ని నడిపిందని, పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, ప్రస్తుతం ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తుందని కేటీఆర్ అన్నారు. ఎన్నో ఉద్యమ సంస్థలు రాష్ట్రంలో దేశంలో పుట్టిన అవి కాలగర్భాన్లో కలిసిపోయాయని, కానీ 25 ఏళ్లు సమర్థవంతంగా కేవలం టిఆర్ఎస్ టిడిపి మాత్రమే ఉన్నాయని తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ హిమాలయాలకు తీసుకువెళ్లారని ప్రశంసించారు. తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ భవన్ వైపు చూస్తారని, లెగిచర్ల బాధితులైన హైడ్రా బాధితులైన మూసి బాధితులైన హెచ్ సి యు విద్యార్థులైనా ఎవరికైనా గులాబీ జెండా ఉందని ధైర్యం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎక్కడికక్కడ జన సమీకరణ కోసం పెద్ద ఎత్తున కష్టపడుతున్నారని తెలిపారు. పూర్వ వరంగల్ జిల్లా నేతలు బహిరంగ సభ ఏర్పాట్ల కోసం గత 15 రోజులుగా శ్రమిస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వి సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, తాటిపల్లి రాజయ్య, ధర్మ రెడ్డి, నాగూర్ల వెంకన్న, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్రావు, వద్దిరాజు రవిచంద్ర, వాసుదేవ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, స్థానిక నాయకులు తంగెడ మహేందర్, తంగడ నగేష్, శ్రీపతి రవీందర్, చిట్టి గౌడ్, గొల్లె మహేందర్, ఎల్తూరి స్వామి, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల వారసంత...వాహనాల రాకపోకలు ఎలా?



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ లో ప్రతి బుధవారం నిర్వహించే వార సంత జగిత్యా ల వెళ్లే రహదారి కి ఇరువైపుల రోడ్డుపైనే వ్యాపారస్థులు దుకా ణాలు ఏర్పాటు చేయడం,రోడ్డు మొత్తం సంతకు సరుకులు కొన డానికి వచ్చిన ప్రజలతో క్రిక్కిరిసి పోవడంతోవాహనాలరాకపోకల కు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. జగిత్యాల నుండి వెల్గటూర్ కు వచ్చే ఆర్టీసి బస్సు ఈవారసంత నుండే బస్టాండ్ కు వెళ్ళాల్సి ఉండగా రోడ్డుపైనే దుకాణాలు ఉండడం తో ఇబ్బంది కలుగు తుంది. బుధవారం ఆర్టీసీ బస్సు వారసంతనుండి వెళ్లే పరిస్థితి లేక డ్రైవర్ దిగి దుకాణం కాస్త జరుపాలని కోరగా దుకాణాదా రులు అందుకు నిరాకరించడం తో కొంత వాగువివాదం చోటు చేసుకుంది. మేము వారసంత లో దుకాణం పెట్టుకోవడానికి టాక్స్ చెల్లిస్తున్నామని ఎందుకు జరపాలని దుకాణాదారులు అంటుంటే, మేము బస్సు ఎలా నడుపాలని డ్రైవర్ వాదించడం ఇలా ఆటోలు,బైక్ లు వారసంత రోజు ఈ రహదారిపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రామ పంచా యతీ వారసంత వేలం వేయడం ద్వారా ఆదాయం సమకూర్చుకో వడంతప్ప ఈ ఇబ్బందిని పట్టిం చు కోవడం లేదు.జనంతో క్రిక్కిరి సిన వారసంతలో వాహనాలు వెళితే ప్రమాదాలు జరిగే పరిస్థి తి ఉంది.కొన్నేళ్లుగా ఈ వారసం తతో ప్రాయాణికుల వాహనాల కు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా పట్టించుకోక పోవడం విచారకరం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ వారసంతను వేరేచోటికి మార్చ దమా లేక ఇబ్బందులు కలగ కుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పహెల్గాం మృతులకు కొవ్వొత్తుల నివాళి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్ర మూకల పాశవిక దాడిలో అసువులు బాసిన 27 మంది పర్యాటకులకు బుధవారం కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఉగ్ర మూకలు హిందువులపై చేసిన పాశావిక దాడిని తీవ్రంగా ఖండించారు. గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్తించారు. ఈ చర్యకు పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హేచ్చరిం చారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపతి జనార్దన్ పార్టీ సీనియర్ నాయ కులుమునిమడుగుల భూమయ్య,గట్ల రాజేందర్, సుద్దాల రమేష్, సిరిపురం తిరుపతి, గుమ్మల చెందు, సంగ శ్రీధర్, కొల్లూరిజిత్ అత్తె శ్రీనివాస్, కంది రమేష్, అత్తె వెంకన్న, ముద్దసాని శంకర్, గణేష్, సురేష్, కృష్ణ,శ్రీను తదిత రులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కు దీటుగా పనిచేస్తున్నాయని,తమ పిల్లల ను,తల్లిదండ్రులు దూరప్రాంతా ల్లోని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి ఇబ్బందులు పడకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ముందస్తు బడి బాటకు సంబందించి ముద్రించిన కరప త్రాలను కార్యక్రమంలో ఆవిష్కరించి పంపిణి చేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేసి, వేసవి సెలవులు కావడంతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ఎచ్ఎంనందయ్య, ప్రధానోపాధ్యాయులు గంగన్న,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయ కమిటీ చైర్మన్‌గా రాజ్ కుమార్

### -గోదావరి నది తీరంలో ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి దేవాదాయ శాఖ పరిదిలో ఉన్న శ్రీ మల్లికార్జున గంగామాత ఆలయ కమిటీ చైర్మన్‌గా నాచుపల్లి రాజ్‌కుమార్ చైర్మన్‌గా నియామకమయ్యారు. బుధవారం ఎండోమెంట్ అధికారి విక్రమ్ సమక్షంలో పాలకవర్గం నాచుపల్లి రాజ్ కుమార్ చైర్మన్ గా,సభ్యులుగా గన్నారపు భాగ్యలక్ష్మి , గుజ్జుల శ్రీనివాస్,చిరుకూరి నడిపి రాజన్న ,సేర గంగాధర్ ప్రమాణ స్వీకారం జరిగింది.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన నాచుపల్లి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామక అవకాశాన్ని కల్పించిన జువ్వాడి నర్సింగ్ రావు,జువ్వాడి కృష్ణన్న , మాజీ సర్పంచు నర్సక్క మండల కాంగ్రెస్ నాయకులకు మరియు గ్రామ ప్రజలకు కాంగ్రెస్ కుటుంబ సభ్యుల కు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిరంతరము అహర్నిశలు పాటుపడుతూ నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో అభివృద్ధి ముందుకు తీసుకుపోతామని అవినీతి జరగకుండా చూసుకుంటామని అని అన్నారు. నూతన పాలకవర్గమును పలువురు నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బోరిగం రాజు, , వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ సర్పంచ్ నర్సక్క,దాసరి చిన్న రాజన్న, కార్యదర్శి మనోజ్, అక్కినపల్లి శంకర్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగం గంగాధర్, నాయకులు వాల్గొట్ నరేష్,అర్చకులు ఓంకార్ శర్మ, మద్దుల మద్దుల గంగారెడ్డి, సెక్రెటరీ శివ కేశవులు ,సెక్రెటరీ రాజేందర్ ,నాయకులు మాజీ ఉపసర్పంచ్ బెల్లాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ బట్టు శేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించుకోవాలి

### -యామపుర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (23) :** కోనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలని జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. బుధవారం మండలోని వేములకుర్తి గ్రామంలో సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు ,స్దానిక నాయకుల తొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని,ప్రభుత్వం అందిస్తున్న 2320 క్వింటాలు గిట్టుబాటు ధర పోందలని ఆయన సుచించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం వైస్ చైర్మన్ అరె గంగారెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్ ,విండో డైరెక్టర్ లు గుమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్,నాయకులు పెంట లింబద్రి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,నాయకులు నాంపల్లి వెంకటాద్రి గుజ్జె గంగాధర్, అన్నారపు రాజరెడ్డి, పట్నం నర్సయ్య ,రాధరపు దేవదాస్, బుర్రి ముత్యం,దేశేట్టి రవి, తరి రామానుజం, పుప్పాల రాజేష్ రాజేష్ ,విండో సీఈవో నేమురీ మహేందర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8 వేలకోట్ల బిల్లులు చెల్లించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్ల అమర్నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాపల్లి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకళ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 9,000 మంది ఉన్నారని వారి గ్రాట్యూటి కమిటేషన్ జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లులు దాదాపు 8 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు చంద్రకళ 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేశారని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా చేశారన్నారు. అనంతరం చంద్రకళను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధాపాధ్యాయులు నరేంద్ర, మండల విద్యాధికారి జమున, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, నాయకులు శ్రీనివాస్, ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులంలో

# విరిసిన విద్యాకుసుమం

### -ఇంటర్‌లో 995 మార్కులు సాధించిన మీనాక్షి



**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 23 :** తల్లి, తండ్రులు లేకున్నా సోదరిమనుల ప్రోత్సాహంతో, ఆకుంటిత దీక్షతో చదివి జన్మనిచ్చిన వారికే కాకుండా తాను చదివిన గురుకుల కళాశాలకే పేరు తీసుకువచ్చిన విద్యార్థిని ఆకునూరి మీనాక్షి అందరి ప్రశంశాలు అందుకుంటోంది.జగిత్యాల జిల్లాలోని గురుకుల విద్యార్థిని మీనాక్షి ఇంటర్ మీడియేట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిందని ప్రిన్సిపల్ తెలిపారు.మల్యాల మండలం తాటిపల్లి గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు ప్రతిభకనబరిచారు.ఈ కళాశాలలో చదువుతున్న కొడిమ్యాల మండలానికి చెందిన ఆకునూరి మీనాక్షి బైపీసీలో 995 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది.ఆమెకు తల్లిదండ్రులు లేనప్పటికీ ఏ మాత్రం కుంగిపోకుండా తన సోదరిల ప్రోత్సాహంతో మంచి మార్కులు పొందిందని, మీనాక్షి ని అభినందించారు.అలాగే జగిత్యాల ఆల్ఫోర్స్ కాలేజీలో చదివిన రాధ వెంకటేశ్వర్లు, సంధ్య ల కూతురు రాధ నిఖిత ఇంటర్ ఫలితాల్లో ఎంపీసి విభాగంలో 963 మార్కులు సాధించింది.ఈమెను కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ తరపున అనాధ శవంను ఖననం



**చురకలు విలేఖరి,మెట్‌పల్లి ,ఏప్రిల్ 23 :** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో నిన్న విట్టంపేట వరద కాలువలో కొట్టుకు వచ్చిన అనాధ శవం ను మెట్పల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒకరోజు మార్చురీలో అనాధ శవం భద్రపరిచి బంధువులు ఎవరు రానందున పోలీసుల సహకారంతోమెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్లో నుండి అనాధ శవం తీసుకెల్లి మున్సిపల్ తరఫున అనాధ శవంను ఖననం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముజీబ్, రవి, సాయి,సాయిలు, పోలీస్ సిబ్బంది మనోజ్ పాల్గొన్నారు.

## ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి ఫోన్ అప్పగింత




**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బోడ కుల్దీప్ ఎప్రిల్ 06 రోజున తన యొక్క ఫోను ఎక్కడో పడిపోయినదని తేదీ 07న అతడు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే క్రైమ్ ప్రోర్టల్ లో వివరాలను నమోదు చేయగా ఆ బాధితుడు పోగొట్టుకున్నతన ఫోనును బుధవారం ట్రేస్ అవుట్ చేసి పోలీసులు బాదితుడు కి అప్పగించారు. ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్న లేదా దొంగతనానికి గురి అయిన ఫోన్ వివరాలను క్రైమ్ పోర్టల్ లో నమోదు చేస్తే తిరిగి ఆ మొబైల్ ఫోన్ ను పొందే అవకాశం ఉంటుంది, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి, ఎవరికైనా మొబైల్ ఫోన్లు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 23 :** న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీవోపి అవగాహనా సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పుడు మారిన బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ప్రతి న్యాయవాది ఐదేళ్లకు ఒకసారి ప్రాక్టీస్ చేస్తున్నట్టు సర్టిఫికెట్ పొందాలన్నారు. కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకునే న్యాయవాదులువెల్ఫేర్ ఫండ్ చెల్లించాలని సూచించారు. కొత్తగా వచ్చే న్యాయవాదులు డ్రెస్ కోడ్, ప్రవర్తన నిబందనలు పాటించాలని అన్నారు. అనంతరం ఆయనకి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ కల్చరల్ కార్యదర్శి సుమలత, స్పోర్ట్స్ కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి మెంబర్లు మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజాబింకర్ వెంకటేష్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవం

**-విద్యార్థులకు అబాకస్ మెడల్స్ ప్రధానం**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ శ్రీ చైతన్య పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,విద్యార్థులు రైతులు, డాక్టర్, సైనికుల నుద్దేశించి ప్రదర్శించిన నాటిక, విన్యాసాలు పలువురిని అకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యాబోధ న పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దని,శ్రీచైతన్య పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయమనితెలిపారు, అబా కస్,కిండర్ గార్డెన్, కరాటే ఎలాం టి చిల్డ్రన్స్ డే,ఏ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినాతల్లి దండ్రుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోబోమని,అందరి సహకారం ఇలాగే కొనసాగితే మా పాఠశాలను ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్ది విద్యార్థుల బావి భావితకు పాటుపడ తామని స్పష్టం చేశారు. అనంతరం అబాకస్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సర్టిఫికెట్స్ పంపిణీ తోపాటు ప్రోగ్రెస్ కార్డ్స్ ను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి షహీ దొద్దిన్,వైస్ ప్రిన్సిప ల్ ఏ.జ్యోతి, పాఠశాల పిఈటీ మమత,పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, సమత,అంజలి,కార్తిక, నవ్య,వి.శిరీష, సాహితి,జి.శిరీష,స్వప్న, సువర్ణ, అనూష,అందాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల కోసం మెట్‌పల్లి ప్రభుత్వ కళాశాల సిబ్బంది ప్రచారం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 23 :** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధిగా చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే . వేంకయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెట్ పల్లి మార్కెట్ ఏరియా, గోల్ హనుమాన్ ఏరియా తదితర ప్రాంతాల్లో అడ్మిషన్ల కోసం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది బుధవారం రోజున విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మెట్ పల్లి కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు ఉండవని, ఉచిత బోధన అందించడం జరుగుతుం దన్నారు.కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రిన్సి పాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీంపట్నం, గోధూరు,వేములకుర్తి, డబ్బా, యామాపూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాలలో అడ్మిషన్ల కోసం విస్తృతంగా విద్యార్థులకు అవగాహన కల్పించి,విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య , అంజయ్య, శ్రీకాంత్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సానిటరీ పరికరాలు అందజేత



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 23 :** ధర్మపురి పురపాలక సంఘం నందు పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి సానిటేషన్ పరికరాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ అందజేశారు.సిబ్బంది ఉపయోగించే పరికరాలు, పిపిఈ కిట్లు, తట్టలు ,పారలు, చీపుర్లు, గ్లౌజులు, కమిషనర్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బాలే గంగాధర్,సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ , సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 23 :** గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ దమ్మన్నపేట గ్రామాలలో బుధవారం పిఎసిఎస్ చైర్మన్ గంధె వెంకట మాధవరావు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ వరందన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంల డైరెక్టర్లు కొమురయ్య, నాగయ్య, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తాళ్ల కొత్తపేటకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు కోల చరణ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం 9వ రోజు కర్మ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ ఆయన కుటుంబానికి,ప్రగాఢ సానుభూ తి తెలియజేస్తూ వెల్గటూర్ మండల బిఆర్ఎస్ నాయకుల తో10 వేల నగదు, 25 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో చల్లూరి,రాంచందర్ గౌడ్ ,జూపా క కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్ , బిడారి తిరుప తి,ధ్యావనపల్లి ఎల్లయ్య , రంగు భూమయ్య , ధ్యావనపల్లి సుధాకర్,తదితరులుపాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు.. కన్నీటి నివాళులు

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 23 :** కుల,మత ప్రాంతం భేదం లేకుండా అన్నదమ్ముళ్ల కలిసి మెలుగుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకం . సామాన్యులను చుట్టుముట్టి ఆటావికంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థుల చర్య అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోని ఉద్రేకం రగిల్చింది.జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని రాయికల్ పట్టణంలో బుధవారం స్థానిక అంగడి బజార్ నుండి గాంధీ చౌక్ వరకు పట్టణ ప్రజా ప్రతినిధులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు.

## నేడు జగిత్యాలలో ఉచిత బీఎండి క్యాంప్

**-డాక్టర్. విజయ్ కుమార్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల జిల్లా కేంద్రం గొల్లపల్లి రోడ్డులో గల ముంబాయి ఆసుపత్రిలో గురువారం ఉదయం 11 గంటలకు బీఎండి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ప్రముఖ డాక్టర్. విజయ్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎముకల బలంగా ఉంటేనేమనిషి ఆరోగ్యంగా ఉన్నట్లేనని డాక్టర్ అన్నారు.ఎముకలు విరిగేంత వరకు వేచి ఉండకుండా ఎముకల ఆరోగ్యం పరీక్షించడానికి బోన్ మినరల్ డేన్సిటి క్యాంప్ పేరిట ఉచిత పరీక్షలు చేస్తామని ఆయన తెలిపారు.గతంలో ఎముకలు విరగడం,40 సంవత్సరాల వయస్సు, డయాబెటీస్, థైరాయిడ్, కండరాల బలహీనత, వీపు నొప్పి,బలహీనమైన చేతి గ్రిప్ వంటి వారు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవచ్చని విజయ్ కుమార్ రెడ్డి సూచించారు.

## దొంగతనం కేసుల్లో నిందితునికి జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** జగిత్యాల రూరల్ మండలంలోని బాలపల్లి, జాబితాపూర్ గ్రామాల్లోని కొత్త రాజరాజేశ్వరస్వామి, లలిత పరమేశ్వరి ఆలయాల్లో 2024 అక్టోబర్లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడు వడ్లూరి నాగరాజుకు 4 నెలల 11 రోజుల జైలుశిక్ష, రూ. 400 జరిమానా విధిస్తూ బుధవారం జడ్జి శ్రీనిజ కోహిర్కర్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన ఎస్ఐ సధాకర్, పిపి రజిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 23 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి డా.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఫార్మసీలో మందులు, పలు రికార్డులను పరిశీలించారు. ఎండదెబ్బ, వడదెబ్బ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.పరమేశ్వరీ, డా.నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, ఎంఎల్ఏ హెచ్ మహిపాల్, ఫార్మసిస్టు శ్రీలత, ఏఎన్ఎంలు వనలక్ష్మి, లత, ఆశాలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 23 :** బీర్ పూర్ మండల కేంద్రంలో బుధవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ మండలంలో 200 ఎకరాల్లో ఆయిల్పాం సాగు చేస్తున్నారని, రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శిరీష, లోహియా కంపెనీ ప్రతినిధి ఎల్.రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 23 :** ధర్మపురి మండలం లోని దోనూరు ప్రాథమిక పాఠశాల కు బుధవారం దోనూరు గ్రామానికి చెందిన సింగపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న మందపల్లి రమేష్ దంపతులు (ఏ.ఐ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు బోధన కొరకై డెల్ కంపెనీ కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కే. స్వప్నప్రియ ఉపాధ్యాయులు కాశెట్టి రమేష్, పి .సాయి దివ్య, కె. రజిత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ లన్నారు. ఏఐసిసి పిసిసి పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట. కిష్టు నాయక్ తండా, అల్మాస్పూర్ గ్రామాలలో జై బాపు,,,, జై భీమ్,,,, జై సంవిధాన్,,,కార్యక్రమం లో భాగంగా బుధవారం అంబేద్కర్, గాంధీ మహాత్ముని విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ గాంధీ మహాత్ముడి పోరాట ఫలితంగా మనకు స్వతంత్ర పలాలు లభించగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించడంవల్ల అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో బ్రతుక గలుగుతున్నా మన్నారు, ఎల్లారెడ్డిపేట మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి బాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అనేక సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తేవడానికి ప్రధాన కారకుడయ్యాడని ఆయన కొనియా డారు. ఈ కార్యక్రమంలో రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ శెట్టిపల్లి బాలయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి బండారి బాల్ రెడ్డి ,గంట బుచ్చా గౌడ్, గుర్రపు రాములు, పందిల్ల శ్రీనివాస్ గౌడ్ కోనేటి పోచయ్య. అల్మాస్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోనవేని రాజయ్య, సిరిసిల్ల సురేష్ లక్ష్మణ్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇలియాస్ బాబా వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎఫ్,ఎల్.ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపికైన-గోలివాడప్రాథమిక ఉన్నత పాఠశాల



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం) ఏప్రిల్ 23 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివడా గ్రామనికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల గోలివాడ పెద్దపెల్లి జిల్లా స్థాయిలో ఎఫ్. ఎల్.ఎన్ చాంపియన్షిప్ స్కూల్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది .ఈ అవార్డు పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని డి. మాధవి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు జొన్నల రవీందర్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపద్యాయులు మాట్లాడుతు ఎఫ్ ఎల్. ఎన్ అనగా జిల్లా స్థాయిలోని పాఠశాలల్లో విద్యార్థులు తెలుగు,ఆంగ్లము ధారాళంగా చదవడం, గణిత చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి సులభంగా చేయడం లాంటి ప్రక్రియలను జిల్లాస్థాయిలో టెస్ట్ లు నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా స్థాయిలోని ఆర్పీలు పరీక్షించి జిల్లాస్థాయిలో ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్షిప్ అవార్డుకు ఎంపిక అయినందుకు మండల విద్యాధికారి కె. ఏకాంబరం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జనగామ శారద, ఏ.జయప్రద,కే. కవితా దేవి హర్షం వ్యక్తం చేశారనిపాఠశాల ప్రధానోపద్యాయులు తెలిపారు.

## బడిబాట కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (23) :**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బడిబాట కార్యక్రమం లో భాగంగా పోస్టర్ ను ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మదు బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే విద్యా బోధన చేస్తున్నామని, అలాగే ఎల్ కేజీ నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుందని తెలిపారు. శారీరక మానసిక వికాసానికి యోగ, కరాటే,డాన్స్తో పాటు కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉంటుం దని అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని సూచిం చారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, బట్టలు, రుచికరమైన మధ్యన భోజనం వసతులు ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చెరిపించాలని గ్రామస్తులకు వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు. మండలం లో బడి బాట నిర్వహిం చలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకంతో మస్తిష్క వికాసం



**-సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం**

**చురకలు విలేకరి జగిత్యాల ఎప్రిల్ (23) :** పుస్తకం మస్తిష్క వికాస సాధన మని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్య దర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు.హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనంపట్ల ఆసక్తి కలిగించడం, సాహి త్యం పట్ల అవగాహన కల్పించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రచనల పై సంబంధించిన రచయితకు పరిమిత సమయం వరకు ఉండే హక్కే కాపీ రైట్ అని వివరించారు. మారుతున్న పరిస్థి తుల వలన మొబైల్ ఫోన్లు ,టీ.వీ.లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువగా సమయం గడపడం వలన పుస్తక పఠనం పట్ల ఆసక్తి తగ్గింద న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు,శ్రావణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్,ఎం.డి.యాకూబ్,దేవేందర్ రావు,నారాయణ,సామ సత్యం రావు, జవ్వాజి సత్యప్రకాశ్,కస్తూరి శ్రీమంజరి ,గంగం జలజ,సింగం పద్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఘనంగా శ్రీమంతాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 23 :** పోషణ్ పక్వాడ కార్యక్రమం లో భాగంగా ఎల్లారెడ్డి పేట మండలంలోని స్త్రీ శక్తి భవన్ లో మండలం లోని 30 మంది గర్భిణీ లకు ఘనంగా శ్రీమంతాలు చేయడం జరిగింది అలాగే 20 మంది 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిడిపిఓ. ఉమారాణి గారు హాజరైనారు. కార్యక్రమంలో 1000 రోజుల ప్రణాళిక లో తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారం గురించి తెలియజేయడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పెట్టాలని 6 నెలలు నిండిన పిల్లలకు తల్లీ పాలతో పాటు అనుబందాహారం మెదలు పెట్టాలని సంవత్సరం 2 సంవత్సరాలు నిండే వరకు 100% ఇమ్యూనైజేషన్ జరిగేలా గా చూడాలని సూచించారు. కార్యక్రమానికి సూపర్ వైజర్ జి. కళావతి పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ రాజు డిహెచ్ యుబి రమ్యా మండలం లోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ఎక్కువ సంఖ్యలో తల్లులు పిల్లలు హాజరయ్యారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 23 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నీరజ ను బుధవారం రోజున కోర్ట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. కలిసి పూలమొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో పాటుగా ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్థులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి కృషి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 23 :** చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి కృషి చేస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అన్నారు. బుధవారం పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వాణినగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు,బాలింతల సమక్షంలో గ్రాడ్యుయేషన్ డే, సిబిఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులకు పిల్లల అభివృద్ధి గురించి వివరించి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరంల లోపు పిల్లల బరువులు ఎత్తులు తీసి స్థానికంగా దొరికే కూరగాయలు, పండ్లు,ఆకుకూరలు, చిరుధాన్యాలు విరివిగా తీసుకోవాలని తల్లులకు సూచించారు.అనంతరం పెరటి తోటల ప్రాముఖ్యతను, పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత శానిటేషన్ గురించి ప్రత్యేకమైన సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆస్కరి బేగం మహిళలు,కిషోర బాలికలు పాల్గొన్నారు.

# వరకట్న దాహానికి మరో యువతి బలి

**-కొడిమ్యాలలో బుగ్గారం అమ్మాయి దారుణ హత్య..?**
**-పోలీసుల అదుపులో హంతకులు...?**





**చురకలు విలేఖరి, జగిత్యాల, ఏప్రిల్, 23 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము జమున అనే యువతి కొడిమ్యాలలో వరకట్న దాహానికి బలైంది. గత ఏడాది క్రితం కొమ్ము జమున (అలియాస్ దుబ్బాక జమున) ను కోడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ కు ఇచ్చి పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో లాంఛనాల ప్రకారం సామాగ్రితో పాటు లక్షల్లో వరకట్నం కూడా ముట్ట చెప్పారు. అయినా అదనపు వరకట్నం పేరుతో తరచుగా జమునను పలు సార్లు వేధించారు. అంతే కాకుండా జమున భర్త రాహుల్ కు అక్రమ సంబంధాలు ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తు న్నాయి. వరకట్న హత్యకు గురైన జమున మృత దేహానికి బుధవారం జగిత్యాల ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. బుధ వారం సాయంత్రం బుగ్గారంలో జమున మృత దేహంతో అంతిమ యాత్ర నిర్వహించి దహన సంస్కారాలు చేశారు. జమున తల్లి కొమ్ము పోసవ్వ తల కొరివి పెట్టారు. కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జగిత్యాల డీఎస్పీ డి.రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ లు ప్రత్యక్షంగా హాజరై జమున హత్య కేసును శోధిస్తూ జమున హత్యకు గల బలమైన కారణాల కోసం పలు కోణాల్లో విచారణ జరుపుతు న్నారు. జమున భర్త రాహుల్ తో పాటు అత్త - మామలను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఏసిటిఓ,డిసిటిఓలకు సీటిఓ
# ప్రమోషన్లకై డిపార్ట్మెంటల్ డిపిసి ఏర్పాటు చేయాలి

**-వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 23 :** రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో ఖాళీగా ఏర్పడిన వాణిజ్య పన్నుల శాఖ అధికారి డి సి టి ఓ సహాయ వాణిజ్య పనుల శాఖ అధికారి ఖాళీ పోస్టులలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వడానికి డిపిసి ను వెంటనే ఏర్పాటు చేసి వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంత కుమారి రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వీ తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరిత లకు వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ టి సి టి ఎన్జీవోస్ డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సలావుద్దీన్ టీఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ ఎం సునీత వాణిజ్య పనుల శాఖ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ టీసీ టీఎన్జీవోస్ సంఘ నాయకులు కృష్ణవేణి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ బారి, కే అనిల్ కుమార్, ఎం రజిత, ఎం సునీత, గంగా, మొహమ్మద్ ఇలియాస్, రాజేశ్వరరావు,కే శ్రీనివాస్ సమక్షంలో తెలంగాణ టిసిటిఎన్జీవోస్ సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇప్పటికైనా వాణిజ్య పనుల శాఖలు ఖాళీగా ఏర్పడిన పోస్టులతో పాటు పదవి విరమణ పొందిన కాళీ పోస్టులలో కూడా సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ఏ సి టి ఓ లకు డిసిటివోలు డి సి టి ఓ లకు వాణిజ్య పనుల శాఖ అధికారి ప్రమోషన్లు కల్పించి ఖాళీగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కమిషనర్ కార్యాలయం అడిషనల్ కమిషనర్, కార్యాలయం జాయింట్ కమిషనర్ కార్యాలయం, సీటీవో కార్యాలయంలో ఖాళీగా ఏర్పడిన ఈ పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కె హరిత వెంటనే చొరవ తీసుకొని డిపార్ట్మెంటల్ డిపిసి ఏర్పాటు చేసి ఈ పోస్టుల్లో అర్హత గల సీనియార్టీ మరియు రోస్టర్ ప్రకారం ప్రమోషన్లు కల్పించినట్లయితే బాగుంటుందని రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతా కుమారి, రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వీ, రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే, హరిత కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం

**-అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 23 :** రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై బుధవారం చొప్పదండిలోని GRRఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు.రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆధారాలతో దరఖాస్తు చేస్తే పాస్ పుస్తకాల్లోని తప్పులను సవరిస్తా మని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చే దని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి నియమ నిబంధనలు లేకపోవడంతో రైతులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతులు తమ భూమిని తాము అవసరానికి అమ్ముకునే పరిస్థితి కూడా ఉండేది కాదని అన్నారు.ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలూ లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ఇలఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.

## పాత్రికేయునికి సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 23 :** టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ ను బుధవారం బీసీ నాయకులు కురుమ దేవయ్య, గురుకులాల రాష్ట్ర పేరెంట్ కమిటీ సభ్యులు గోరుమంతుల సురేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూనే జర్నలిస్టు సంఘంలో మరెన్నో పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుతుబ్ అందే మారుతి పలువురు నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి అభినందనల వెల్లువ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 23 :** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాలు వెలువడగా ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంనకు చెందిన మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత -బాలరాజ్ యాదవ్ దంపతుల కూతురు ఒగ్గు శ్రీనిధి యాదవ్ బై పి సి లో 435/440 రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించగా ఒగ్గు శ్రీనిధి యాదవ్ ను ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి, బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి లు అభినందించారు.ఒగ్గు శ్రీనిధి యాదవ్ నర్సరీ నుండీ అయిదవ తరగతి వరకు కిషన్ దాస్ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో,ఆరవ తరగతి నుండీ పదవ తరగతి వరకు ఎల్లారెడ్డిపేట లోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో చదువు కుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో నీట్ పరీక్ష రాసి ఎంబిబిఎస్ లో సీటు సాధించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టి డాక్టర్ గా సేవలందించాలని వారు ఆకాంక్షించారు .ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ దంపతులను వారు అభినందించారు.

## పాడి కౌశిక్ రెడ్డి నీ ఎదిరించలేకనే విమర్శలు




**చురకలు విలేఖరి హుజురాబాద్ ఏప్రిల్ 23 :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశల నిధి.. అభివృద్ధికి ప్రాణపత్యం అయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తప్పుడు కేసులు బనాయించడమే ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీకి మిగిలిన అఖరి ఆయుధం. ఎందుకంటే వాళ్లలో కౌశిక్ రెడ్డిని ప్రజల్లో ఎదుర్కొనే ధైర్యం లేదు.. ఓటుతో ఓడించే బలమే లేదు.ప్రజల విశ్వాసంతో గెలిచిన నాయకుడు కౌశిక్ రెడ్డి - తాతల పేరు, తండ్రి పేరు చెప్పుకుంటూ రాజకీయాల్లోకి రాలేదు. హుజురాబాద్ నేల మీద ప్రజల మధ్య నడిచి, వారి సమస్యలను పగడ్బందిగా పరిష్కరిస్తూ ఎమ్మెల్యే అయ్యారు.దమ్ముంటే ప్రజాక్షేత్రంలో వచ్చి పోటీ చేయండి! దొంగ కేసులతో కాదు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, యువనేత కేటీఆర్ కౌశిక్ రెడ్డిలో ఉన్న నాయకత్వాన్ని గుర్తించి ఎమ్మెల్సీగా విప్ గా అవకాశం ఇచ్చారు. హుజురాబాద్ లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశారు. అది సహించలేకే కాంగ్రెస్ పార్టీ అడ్డు పెడుతోంది. నిధులు అడ్డుకుంటోంది. ఇదే వారి కుయుక్తి రాజకీయాల బొమ్మ!మీ స్థాయి కౌశిక్ రెడ్డిని విమర్శించాలా?మీరు పెద్ద జోకర్లు! మీ నేతల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు - నాయకత్వం మీదే నమ్మకం లేని పరిస్థితి. ఒక వార్డు మెంబర్ గా గెలవలేని స్థితిలో ఉన్నవారు, ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతున్నారా?పికౌశిక్ రెడ్డి పై కేసులు పెట్టడం కొత్తకాదు.. ఆయన పోరాటం ఆగదు!కౌశిక్ రెడ్డి - కేసులకు బీటలు వేశారు.. బెదిరింపులకు లొంగరు. ప్రజల కోసం నిలబడిన సత్యపథయోధుడు. ఆయన్ని ఓడించాలంటే ఒక్క మార్గమే - ప్రజల తీర్పు! దొంగ పన్నాగాలు పని చేయవు.మళ్లీ పోటీ చేస్తే మళ్లీ గెలుస్తారు - మెజారిటీ రెట్టింపు!లిమీరు ఏమన్నా రాసిపెట్టుకోండి - హుజురాబాద్ ప్రజలు ఎప్పుడు కౌశిక్ రెడ్డితో ఉంటారు. ఆయన నాయకత్వం హుజురాబాద్‌కు అవసరం హుజురాబాద్ టౌన్ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు విడపుఅనురాగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 23 :** ఎలిగేడు మండలం, బురహానిమియాపేట, సుల్తాన్ పూర్ గ్రామాలల్లో ఐకేపీ & సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఎలిగేడు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 24 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు (?24,02,784/-) 24 లక్షల 2 వేల 784 రూపాయల విలువ గల చెక్కుల ను అలాగే 69 మంది లబ్దిదారులకు ?20,27,500 /- లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు పంపిణీ చేశారు.అంతకు ముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతిలో 10 జీపి సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేశారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పేదప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది తోడ్పాటును అందిస్తుందని పేదల కోసం కడుపునిండా భోజనం చెయ్యాలనే స్వర్గీయ ఎన్టీఆర్ 2 రూ. ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చెయ్యాలనే లక్ష్యం తో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు అలాగే తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజక వర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని,గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీ లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల పంటపొలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడం జరిగిందాన్ని అలాగే సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి ఎనలేని అభివృద్ధి పనులు మంజూరు చేసినారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు.తదుపరి సుల్తాన్ పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు.ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా మరియు ఎ. ఎ. పి నిధులు, స్పెషల్ ఫండ్స్ ద్వారా నూతన వంట గది, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు మరియు ఇతర పనులకు ?43,00,000/- లక్షల రూపాయల నిధులతో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తానే స్వయంగా భోజనాన్ని వడ్డించిన ఎమ్మెల్యే విజయ రమణారావు వడ్డించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బషీర్ ,ఎంపీడీఓ భాస్కర్ రావు, డి ఈ దేవందర్, ఏ ఈ రవీందర్,ఏపీఎం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమా రాజశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు,అర్షణపల్లి వెంకటేశ్వర్ రావు, కొండా తిరుపతి గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, గోపు విజయ భాస్కర్ రెడ్డి, థాంపర్తి వెంకటేశ్వే ర్ రావు, బూర్ల సత్యనారాయణ,నరహరి సుధాకర్ రెడ్డి, పుల్ల రావు, పర్శరాములు, సంపత్ రావు, వెంకన్న, రాజిరెడ్డి, దేవరాజు, అమ్ముల రమేష్, , ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రవాద ఘటన దారుణం



**-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 23 :** జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు టూరిస్టులపై కిరాతకంగా అమానవీయంగా కాల్పులు జరపడం దారుణమైన సంఘటన అని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం ఎల్కతుర్తి కి వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని టూరిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. సుమారు 25 మందికి పైగా టూరిస్టులను తీవ్రవాదులు కాల్చి చంపడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 23 :** జమ్మూ కాశ్మీర్ పెహల్గమ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తు అల్గునూర్ లో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల బొమ్మలతో ఒక భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిప్పు అంటించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉగ్రవాద దాడి మన దేశ హృదయాన్ని వేదించిన ఘోరమైన సంఘటన. ఈ అమానుష చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. మానవ విలువలకు, ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా నిలిచే ఇటు వంటి చర్యలు మన దేశంలో చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ దారుణ చర్య మన సమాజంలోని శాంతి, సమగ్రతపై సాగించిన అఘోరమైన దాడి అని అన్నారు.నిరపరాధ ప్రజలపై ఇటువంటి ప్రణాళికాబద్ధమైన దాడులు మానవత్వా నికి విరుద్ధమైనవే కాక, దేశ భద్రతకు సవాలుగా నిలుస్తున్నాయి. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబా లకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నాము. ఈ ఘటనపై విచారణ జరిపి, దోషులను త్వరితగతిన గుర్తించి, కఠిన శిక్షలు విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. ఇలాంటి క్రూర చర్యలకు ఏ రూపంలోనూ భవిష్యత్తు లో తావుండకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.భద్రతా వ్యవస్థలను మరింత పటిష్టపరచాలని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరుగకుండా ఉండేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరుతున్నాము. శాంతి, ఐక్యత, మానవతా విలువల పరిరక్షణకు మేము నిరంతరం కట్టుబడి ఉన్నాము.మన సమాజంలో భయం కంటే ధైర్యం గొప్పదని, ద్వేషం కంటే ప్రేమ శక్తివంతమైనదని ఈ సందర్భంలో మేము మరలా గుర్తుచేసుకుంటున్నము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, కిమ్ ఫాహద్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్ళపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, మొహమ్మద్ అజీమ్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిల్, మానకొం డూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుసిద్ధార్థ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, బండి శరణ్య మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాప విమోచనానికి వరూధిని ఏకాదశి

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**



వరూధిని ఏకాదశి హిందూ ధర్మంలో పునీతంగా, పవిత్రంగా భావించబడే వ్రతాలలో ఒకటి. ఇది కేవలం ఒక ఉపవాస దినం మాత్రమే కాక, మనిషి ఆత్మను పరిశుద్ధం చేసే పరమ పవిత్ర కార్యం.ఈ సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీ గురువారం నాడు వరూధిని ఏకాదశి సంభవిస్తోంది. ఈ పవిత్ర తిథి హిందూ ధార్మిక చరిత్రలో విశేష ప్రాముఖ్యాన్ని కలిగినదిగా పూరాణాలు పేర్కొంటున్నాయి. పాప విమోచనకు మార్గాన్ని చూపే ఈ రోజు, ఉపవాస వ్రతం, జాగరణ, భక్తితో నారాయణుని ఆరాధన చేస్తే మోక్ష ఫలితాన్ని పొందవచ్చని శ్రద్ధగా విశ్వసించబడుతుంది.పద్మ పురాణంలో వరూధిని ఏకాదశి వ్రత విశిష్టతను తెలియజేసే ఒక చారిత్రక గాథ ఉంది. ప్రాచీన కాలంలో మాంధాత అనే మహారాజు అరణ్యవాసంలో ఒక దారుణమైన ఘటనను అనుభవిస్తాడు. ఆయన ధ్యానంలో లీనమైనప్పుడు ఒక ఎలుగుబంటి అతని మీద ఆకస్మికంగా దాడి చేస్తుంది. విష్ణువు సుదర్శన చక్రంతో ఆ మృగాన్ని సంహరిస్తాడు కానీ అప్పటికే మాంధాత తన కాలు కోల్పోతాడు.ఈ అఘటనకు కారణంగా పూర్వజన్మ కర్మలే అని విష్ణువు తెలియజేస్తాడు. పాప పరిహారానికి వరూధిని ఏకాదశి ఉపవాస వ్రతాన్ని పాటించాలని సూచిస్తాడు. ఆ వ్రతాన్ని నిష్ఠతో ఆచరించిన మాంధాత తన శరీర సంపూర్ణతను తిరిగి పొందుతాడు. ఈ కథ ద్వారా వరూధిని ఏకాదశి వ్రత ప్రభావాన్ని పురాణం స్పష్టంగా తెలియ జేస్తుంది.'వరూధిని' అనే పదానికి 'రక్షణ కలిగించేవి' అనే అర్థం ఉంది. ఇది అధిక దోషాలను తొలగించడంలో అత్యంత శక్తివంతమైన ఏకాదశిగా పరిగణించ బడుతుంది. బ్రహ్మవైవర్త పురాణం, స్కాందపురాణం మొదలైన ధార్మిక గ్రంథాలలో ఈ వ్రతానికి విశేషమైన ప్రాముఖ్యతను ఇస్తారు.వరూధిని ఏకాదశి వ్రతాన్ని పాటించేవారు ముందురోజు (దశమి) సాయంత్రం స్వచ్ఛతతో ఆహారం తీసుకుని, ఏకాదశి రోజంతా ఉపవాసంగా ఉంటారు. భగవంతుని భక్తి పాటలు పాడుతూ, నామస్మరణతో, విష్ణు సహస్రనామ పారాయణ, గీతా పఠనంతో ఆ రోజును గడిపే ప్రాముఖ్యత ఉంది.ఉపవాసం పూర్తిగా చేయలేనివారు పళ్లు, పాలు వంటి ఫలహారాలతో ఆచరించవచ్చు. ద్వాదశి రోజు సత్కార్యాలు చేయడం, బ్రాహ్మణ భోజనాలు పెట్టడం, దానం చేయడం వ్రతాన్ని పూర్తిగా చేసే భాగాలుగా భావిస్తారు.వ్రతమున కట్టుబడి ఆచరించిన వారు జన్మ జన్మల పాపాల నుండి విముక్తి పొందుతారు. విష్ణు నామస్మరణం వల్ల అంతర్గత శుద్ధి కలుగుతుంది. ఈ వ్రతం శారీరక, మానసిక స్వచ్ఛతను కలిగిస్తుందని ఆధునిక వైద్యం కొంతవరకు సమర్థిస్తుంది కూడా %-% ఉపవాసం శరీర శుద్ధికి దోహద పడుతుంది.నేటి సామాజిక పరిస్థితుల్లో, కాలుష్యం, మానసిక ఆందోళనలు పెరిగిన కాలంలో ఉపవాసం వంటి నియమాలతో శాంతి, శుద్ధి సాధించవచ్చు. తులసి, తీర్థపానాలు, సత్యప్రవర్తన వంటి ధార్మిక సంప్రదాయాలు మానవీయ ధర్మాన్ని బలపరుస్తాయి. వరూధిని ఏకాదశి వ్రతం ద్వారా మనిషి లోతైన శ్రమలు, అన్యాయాలు, అధర్మాలను తొలగించుకునే అవకాశాన్ని పొందుతాడు. ఈ వ్రతాన్ని భక్తితో పాటిస్తూ, పరమాత్మనికి అర్పణగా మార్చుకున్నపుడే నిజమైన వ్రత ఫలితం సార్థకమవుతుంది.